# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 108 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 16 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే

### ఇండియా కూటమికి దానితో సంబంధం లేదు

### కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్య

శ్రీనగర్, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం): ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్‌సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ఈ వ్యవహారంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశిరచుకునే స్వేచ్ఛ ఉంది అన్నారు.



# తుది దశ పోరుకు సిద్ధం!

## మూడో విడత ఎన్నికల ప్రచారం బంద్

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం)

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత ప్రచారం సాయంత్రంతో గడువు ముగిసింది. ప్రచార డప్పులు మోగడం ఆగిపోవడంతో, ఇప్పుడు అభ్యర్థులు, కార్యకర్తలు పోలింగ్ రోజు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 17 ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మూడో విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. ఈ విడతలో మొత్తం 182 మండలాల్లోని 3 752 గ్రామ పంచాయతీలు ఎన్నికల రంగంలోకి దిగుతున్నాయి. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో 3,752 గ్రామ పంచాయతీలకు, 28,406 వార్డులకు 75,283 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ విడతలో 4,157 గ్రామాలకు, 36,434 వార్డులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 394 గ్రామాలు,7916 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 3, 752 గ్రామ పంచాయతీల్లో 12,640 మంది సర్పంచ్ అభ్యర్థుల పోటీ పడుతున్నారు. కాగా, 11 గ్రామాలకు,112 వార్డులకు వివిధ కారణాల వల్ల ఎన్నికలు జరగడం లేదు. ఎన్నికల నిబంధనల ప్రకారం, సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులకు బంద్ అమల్లోకి వచ్చింది. ఇక తుది విడత పోరుకు అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది సిద్ధమయ్యారు. జిల్లాలోని మండల కేంద్రాల్లో ఇప్పటికే పోలింగ్ సామగ్రి చేరుకుంది. 16న ఉదయం 7 గంటల నుంచి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద నుంచి సిబ్బంది ఎన్నికల సామగ్రిని తీసుకుని పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్నారు.

# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

### వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు

### నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్

రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం)



రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని

మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.

సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. ప్లలె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.



# ముగిసిన గోట్ టూర్

### తిరిగి వస్తా... భారత అభిమానులకు మెస్సీ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం)

ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటన ఘనంగా ముగిసింది. తన 'గోట్ ఇండియా టూర్'లో భాగంగా సోమవారం మెస్సీ చివరిగా ఢిల్లీలో సందడి చేశాడు. రాజధానిలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఫుట్‌బాల్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. అర్జెంటీనా జెర్సీలు, మెస్సీ ఫొటోలతో స్టేడియం మొత్తం నీలి సముద్రాన్ని తలపించింది. అభిమానుల కేరింతల మధ్య మెస్సీ తన పర్యటనకు మధురమైన ముగింపు పలికాడు.

వాతావరణం అనుకూలించకపోవడంతో సోమవారం మధ్యాహ్నం నాటికి మెస్సీ ఢిల్లీకి చేరుకున్నాడు. లీలా ప్యాలెస్ హోటల్‌లో బస చేసిన అనంతరం నేరుగా అరుణ్ జైట్లీ స్టేడియానికి బయలుదేరాడు. అప్పటికే వేలాది మంది అభిమానులు తమ ఆరాధ్య ఆటగాడి కోసం ఎదురుచూస్తున్నారు. సెలబ్రిటీ మెస్సీ ఆల్ స్టార్స్, మినర్వా మెస్సీ ఆల్ స్టార్స్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగినా, అందరి దృష్టి మెస్సీ కోసమే నిరీక్షించింది. ఈ మ్యాచ్‌లో మినర్వా అకాడమీ యువ ఆటగాళ్లు 6-0 తేడాతో సెలబ్రిటీ జట్టుపై ఘన విజయం సాధించారు. అభిమానుల నిరీక్షణ ఫలించింది. లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌తో కలిసి మెస్సీ మైదానంలోకి అడుగుపెట్టగానే స్టేడియం మొత్తం దద్దరిల్లింది. దాదాపు అరగంట పాటు మైదానంలో గడిపిన మెస్సీ, యువ ఆటగాళ్లతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడాడు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, బంతులను స్టాండ్స్‌లోకి కిక్ కొడుతూ వారిని ఉత్సాహపరిచాడు. ఈ కార్యక్రమంలో భారత ఫుట్‌బాల్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భుటియా కూడా పాల్గొన్నాడు. అనంతరం మెస్సీ ఐసీసీ ఛైర్మన్ జై షా, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీలను కలిశాడు. ఈ సందర్భంగా జై షా భారత క్రికెట్ జట్టు జెర్సీని, ప్రత్యేకంగా సంతకం చేసిన బ్యాట్‌ను మెస్సీకి బహూకరించారు.

# కవిత చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ, ఐడిపిఎల్ భూములపై సర్వే చేయాలి

### పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం)




2014 నుండి ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని స్థానిక ఎమ్మెల్యేపై, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మా ప్రియతమ నేత రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రపంచ దృష్టిని ఆకర్షించే రెండు అద్భుతాలు ఈ రాష్ట్రంలో జరిగినాయి, తెలంగాణ ప్రజలందరూ చూశారు. గ్లోబల్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా కూడా హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్కసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందన్నారు. హైదరాబాద్ నగరంలో రోజు రోజుకీ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా మరో కొత్త నగరాన్ని నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది అన్నారు. ఈ నగరం ఆధునిక సాంకేతికతలతో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, విస్తృత ఉపాధి అవకాశాలతో యువతకు ఆశాజ్యోతి గా నిలవాలి. అందుకే సంపూర్ణ ప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందనీ తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్‌తో పాటు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మకమైన పాలసీలు.. ఇప్పుడు ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో మూడు అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు తమ జీసీసీ కేంద్రాలను నగరంలో ఏర్పాటు చేయనున్నాయి. ఈ పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా.. స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది అన్నారు." గోట్ ఇండియా ట్రిప్ " అనేది గ్రోత్ అంటేనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అది ఒక ప్రైవేట్ కార్యక్రమం. ఆ కార్యక్రమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక అవకాశంగా ఉపయోగించుకొన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, విద్యార్థుల, క్రీడాకారుల భవిష్యత్తు కోసం అని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే, పెద్ద ఎత్తున ఈ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించి హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఐడిపిఎల్ భూముల గురించి వచ్చింది భూముల గురించి మేము చెప్తున్నాం ఐడిపిఎల్ భూముల్లో కూడా ఆ ఐడిపిఎల్ భూములు ఇప్పుడు ఇందిరానగర్ కాలనీ ఉంది అక్కడ దాని గురించి కూడా కొంచెం చెప్పాలి ఎందుకంటే కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి కవితమ్మ మీరు వీటి మీద చెప్పారు కదా, మీ దాని గురించి ఎలా ఇచ్చారో, వీటి మీద ఎమ్మెల్యే, కృష్ణారావు మీద అన్ని ఆధారాలు బయట పెడతన్నారు. నేనే బాధితుడిని దానికి ఇలాంటివి ఎన్నిఎమ్మెల్యే వారి షాడో చేసింది ఎంత అవినీతి, అక్రమాలు ఎన్ని ఉన్నాయో ఇవన్నీ కూడా బయటికి రావాల్సిన అవసరం ఉంది. కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి, కవితమ్మ చెప్పింది వాస్తవం కొంత, అవాస్తవం కొంత ఉంది. ఈస్ట్ సైడ్ అంతా ఐడిపిఎల్ భూమి ల్యాండ్ కాంపౌండ్ ఉంటది. వాళ్ళేం కబ్జా పెట్టలేదు వాళ్ళు 40 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఉంటున్న గుడిసె వాసులు, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అంతకు ముందు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంతకు ముందు ముఖ్యమంత్రి అయిన మొన్న కేసీఆర్ అయినా ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అక్కడ అభివృద్ధి ఏమి జరగలేదు కానీ మా రేవంత్ రెడ్డి మొన్న పార్లమెంట్ సభ్యుడుగా గెలిచిన రోజు నేనే ప్రత్యక్ష సాక్ష్యంగా ఆ రోజు అక్కడ తీసుకెళ్తే న్యాయం చేద్దాం వీళ్ళంతా మొత్తం పాలమూరు జిల్లా నుంచి బతకడానికి వచ్చినోళ్లే పాలమూరు వాసులు అక్కడంతా వీళ్ళకి న్యాయం చేయాలని ఆనాటి మా పార్లమెంట్ సభ్యుడు ఈనాటి ముఖ్యమంత్రి ఆయన గెలిచిన మొట్టమొదటి ఎంపీ ఫండ్స్ నుంచి ఆ బస్తీలో ఫస్ట్ టైం ఇందిరానగర్ బస్తీలో ఫస్ట్ టైం ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలు మొదలు పెట్టాం మా ముఖ్యమంత్రి నాయకత్వంలోఆ రోజు నుంచి తర్వాత ఎమ్మెల్యే కొన్ని ఫండ్స్ ఇచ్చి మొత్తం రోడ్స్, డ్రైనేజ్, పనులు అయ్యాయి. వాళ్ళు కబ్జా పెట్టడానికి అక్కడకి పోలేదు, పక్కకు జరగలే వాళ్ళు గుడిసెల్లో వాళ్ళే ఉన్నారు. ఇప్పుడు కవిత ఎమ్మెల్యే గేమ్ లో అక్కడ డెవలప్మెంట్స్ అన్నీ ఆపేశారు. మీరు మీరు కొట్టుకోండి మాకేం అభ్యంతరం లేదు కానీ ఆ డెవలప్మెంట్ దాంట్లో రావద్దు అని కోరుకుంటున్నాం. ఎందుకంటే ఆ రోజు ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుడుగా ఆ నిధులు ఇచ్చిన రోజు ఆయన జీహెచ్ఎంసి కౌన్సిల్ లో కూడా మాట్లాడాడు. ఆ నిధులు పర్యవేక్షించడానికి మాలాంటి వాళ్ళని ప్రత్యేకంగా పెట్టాడు. అవన్నీ ఆరోజు సద్వినియోగం అయ్యేలాగా చేశాం. మేము ఎమ్మెల్యే కి ఇక్కడి నుంచి ఛాలెంజ్ చేస్తున్నాం ఎమ్మెల్యే మీరు అదే గేమ్ లో భాగంగానే అక్కడ వర్క్ ఆపేశారు మాకు తెలుసు ఆ విషయం. మీకు ఛాలెంజ్ కాదు, మీకు విన్నవిస్తున్నాం. మీ దగ్గర ఉన్న ఆధారాలన్నీ బయట పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి అవినీతి పరుల భరతం పట్టే సమయం ఆసన్నమయింది. ఈయన ఒక్కడే కాదు, మీ ప్రభుత్వం ఉన్న 10 సంవత్సరాల్లో మీ దగ్గర నుంచి మీ అన్న దగ్గర నుంచి మీ బావ దగ్గర వరకు ఈ వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, వందల ఎకరాల భూములు ఎలా కబ్జా పెట్టారు అని, వీళ్ళ ఆస్తులు ఏంది 2009లో వీళ్లకు ఎంత ఆస్తులు ఉన్నాయి. 2014లో ఎమ్మెల్యే అయినాక ఏంది ఈరోజు పరిస్థితి ఏంది వీళ్ళందరికీ ఇన్నిన్ని లక్షల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, ఇన్ని బిల్డింగులు ఎలా వచ్చినయి ఇంత ఇన్కమ్ ఎట్లా అయ్యింది. ఆ రోజు ఇన్కమ్ టాక్స్ ఏంది ఈరోజు ఇన్కమ్ టాక్స్ ఏంది నివేదికలు ఇవ్వండి. సమగ్ర విచారణ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మా ఎమ్మెల్యే మీద కూడా సమగ్ర విచారణ చేయాలి. మీ హయాంలో 10 సంవత్సరాల్లో ఉన్న చెరువుల కబ్జాలు, నాలాలు బయటికి తీయాలి. నేనే బాధితుడిని అని చెప్పా మీకు ఇంతకుముందు వీటన్నిటికీ మేము విచారణ జరగాలి. అప్పుడున్న కబ్జాలు, ఇప్పుడున్న కబ్జాలు, అప్పుడున్న అక్రమ కట్టడాలు, పార్కుల కబ్జాలు, నాలాల కబ్జాలు, చెరువుల కబ్జాలు అన్నీ బయటికి రావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు ఆ అవకాశం టైం వచ్చింది బయటికి రావాల్సిన పని వచ్చిందని అన్నారు. ఇలా దుర్మార్గమైన ఆటలు కట్టించే టైం వచ్చింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యేపై ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.



## వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

### సమస్యలను పరిష్కరించాలని కోరిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, పీసీసీ సభ్యులు, డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం)**

జీహెచ్ఎంసీ పునర్విభజనలో కొన్ని డివిజన్లకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు కాంగ్రెస్ నేతలు వినతి పత్రం అందించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్య పరిష్కారమయ్యేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అద్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్, డివిజన్ అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, రాము, ఫణింద్ర కుమార్, చిటుకోరి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### చెత్తను రోడ్లమీద వేయకుండా చెత్త సేకరించే ఆటో రిక్షాలలో వేయాలి

### స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




కూకట్ పల్లి, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం) ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలలో అవగాహన కోసం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తను రోడ్ల మీద వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి, వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి జనార్దన్ రావు, నాగేశ్వరావు, దేవేందర్ రావు, జీవన్ రెడ్డి, జంగారెడ్డి, మహీందర్ రావు, ఎల్లయ్య, బాలాజీ, వెంకటరెడ్డి, రమేష్ సేటు, అశోక్ రావు, జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఏ లు మల్లేష్, వెంకటరెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శేషంపల్లిలో గట్టి పోటీ ఇచ్చిన గాయత్రి



మల్దకల్, డిసెంబర్ 15(నమస్తే ఉదయం) గద్వాల జిల్లాలోని మల్దకల్ మండలంలో గల శేషంపల్లి పంచాయతీ ఎన్నికల్లో గాయత్రి గట్టి పోటీ ఇచ్చారు. శేషంపల్లి గ్రామం ఎందరో ఆదర్శరైతులకు నిలయం. ఇంతవరకు ఈ గ్రామంలో ఓట్లు ఒక వైపే పడేవి. కానీ నిన్న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గ్రామానికి చెందిన గాయత్రీ పవన్ కుమార్ గట్టి పోటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంతమ్మ పోటీ చేసి గాయత్రి పై కేవలం 25 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. గాయత్రి వారి కుటుంబ సభ్యులు మాత్రమే ఇంటింటి ప్రచారం చేయగా ప్రత్యర్థి వైపు పలువురు ప్రచారం చేశారు. అయినా గాయత్రి గట్టి పోటీ ఇవ్వడంతో గ్రామస్తుల కాక మండలంలో పలువురు ఆశ్చర్యం చెందారు. ఆదరించి ఓట్లు వేసిన గ్రామస్తులకు గాయత్రీ పవన్ కుమార్ ధన్యవాదములు తెలిపారు.

## నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

### టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం )నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి ఉ పాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరకంటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అల్లాపూర్ డివిజన్ లో కొత్తగా ఏర్పాటు అవుతున్న గాయత్రి నగర్ డివిజన్ 254 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విధానాలను నచ్చి చేరుతున్న 100 మంది ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ స్వాగతం పలుకుతు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని స్పష్టం చేశారు. అలాగే దేశంలో ఘనమైన చరిత్రగల పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ, సంక్షేమ పథకాలలో ఉచిత బస్సు, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ (పది లక్షల ఆరోగ్య భీమా), ప్రజా ప్రభుత్వం తరపున డ్వాక్రా మహిళా గ్రూపులకు పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సుల కాంట్రాక్టులు ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాబోయే రోజులలో అర్హులైన ప్రజలందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో పాత డివిజన్ల తో పాటు కొత్తగా ఏర్పాటైతున్న 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురుతే నియోజకవర్గం లో ఇంటిగ్రాటెడ్ స్కూల్స్, విధ్యా, వైద్యం, స్థానిక సమస్యలు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజి, కమ్యూనిటీ హాల్స్ ఇతర అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నరసింహ యాదవ్, విట్టల్ రెడ్డి, కనకయ్య, రేష్మ, రవి ముదిరాజ్, సుంకన్న, రంగా రావు, జమీర్, రఘుపతి రెడ్డి, సప్పిడి భాస్కర్, రవి ముదిరాజ, అహమ్మద్, పల్లపు వేణు, జమీల్, రంగారావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ నగర్‌ను నాలుగు డివిజన్లుగా ప్రకటించాలి. కర్లపూడి జోగారావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ సర్కిల్ ) డిసెంబర్ 15 ( నమస్తే ఉదయం ):- జవహర్ నగర్ ను నాలుగు డివిజన్లుగా ప్రకటించాలని జవహర్ నగర్ బిజెపి తూర్పు శాఖ అధ్యక్షులు కర్లపూడి జోగారావు అన్నారు. సోమవారం జవహర్ నగర్ కార్పొరేషన్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేసిన సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అభ్యంతరాలు తెలుపుతూ సంబంధిత అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ ను 4 డివిజన్లుగా ప్రకటించాలన్నారు. జవహర్ నగర్ లో సుమారు లక్ష ఓట్లకు గాను కేవలం రెండే రెండు డివిజన్ లు గా మార్చడం వలన ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువలన జవహర్ నగర్ ను కనీసం మూడు లేదా నాలుగు డివిజన్లుగా చేయాలని కోరుతున్నామని అన్నారు. అంతేకాకుండా గతంలో ఒక డివిజన్లోని ఓట్లను 28 డివిజన్ లలో ఉండడం వల్ల ఓటు వేసే ప్రజలకు అటు కార్పొరేటర్ గా నిలబడిన అభ్యర్థులకు డివిజన్ అభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. అనేక సమస్యలకు గందరగోళానికి దారితీసిందని చెప్పారు. ఇప్పటికైనా ఏ డివిజన్లోని ఓట్లు ఆదే డివిజన్లోనే ఉండేట్లుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిహెచ్ఎంసి సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, వేపుల సన్నీ, అనిల్ గుప్తా, మైపాల్ రెడ్డి, గిరి కత్తుల వెంకన్న, మందుల శ్రీధర్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ విభజనతో ఏఎస్ రావు నగర్‌కు అన్యాయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఏఎస్ రావు నగర్ డివిజన్ ) డిసెంబర్ 15 ( నమస్తే ఉదయం ):-ఉప్పల్ నియోజక వర్గం డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ విభజనతో తీరని అన్యాయం జరుగుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఏఎస్ రావు నగర్ డివిజన్ కు సంబంధించి అస్తవ్యస్త విభజన విరమించుకోవాలని తెలంగాణ తెలుగు దేశం పార్టీ డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ నేతలు కప్రా టౌన్ ప్లానింగ్ ఏ సి పి కృష్ణమోహన్ కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఏఎస్ రావు నగర్ డివిజన్ విభజన వల్ల తీరని నష్టం వాటిల్లుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 60 వేల మంది ఓటర్లు ఉన్న డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కు సంబంధించి ప్రభుత్వ అధికారులు స్పష్టమైన విధానం లేకుండా పోయిందన్నారు. డివిజన్ లో ఉన్న కాలనీ లను ఇతర డివిజన్ లలో కలిపి డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కు తీరని అన్యాయం చేశారన్నారు. న్యాయ బద్దంగా అయితే డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ను రెండు డివిజన్లు చేయాల్సి ఉండగా అధికారులు ఏ ప్రాతిపదికన ఇలా చేశారో అధికారులకే తెలువాలన్నారు. డివిజన్ లో ఉన్న ఓటర్లను జాంబ్లింగ్ పద్ధతిలో పక్క డివిజన్లో వేసి డివిజన్ను చిన్నదిగా చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఉన్న డివిజన్ 15 కు సంబంధించి సుమారు 5 కిలోమీటర్ల వరకు విస్తరించి చాలా పెద్ద డివిజన్ చేశారు. ఇలా చేయటం వలన అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి డివిజన్ పునర్విభజన చేయాలన్నారు. పాలనా సౌలభ్యం కలిగించాలని లేని పక్షంలో రాబోవు రోజుల్లో తెలంగాణ తెలుగు దేశం పార్టీ తరుపున వివిధ రూపాలలో నిరసన దీక్షలు చేపడతామని వారు ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్, గడ్డమిధి రాములు యాదవ్, తెలంగాణ తెలుగు దేశం పార్టీ టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శివానంద్, సీనియర్ నేతలు గొట్టిపాటి వెంకటేశ్వరావు, నాగరాజు, గోబేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం: రజిని శ్రీనివాస్.

### పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 15 ( నమస్తే ఉదయం): శంకర శాశంక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్వాల్ జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ గంట నగరాలలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు అమోఘమైన వని వారిని ఆయన అభినందించారు. అనంతరం 50 మంది పారిశుధ్య కార్మికులకు మధ్యాహ్నం భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రజని శ్రీనివాస్, శాశంక, ప్రవీణ్, బి కే శ్రీనివాస్, మధుసూదన్, బాలకృష్ణ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మన్నా చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన క్యారెల్స్ లో పాల్గొన్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి లు, సంఘ సభ్యులు

## మన్నా చర్చ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన క్రిస్మస్ క్యారెల్స్



బుద్వేల్, డిసెంబరు 15 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ క్యారెల్స్ ప్రారంభమైనాయి. చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి ల ఆధ్వర్యంలో క్యారెల్స్ జరిగాయి. మొదటి రోజు బుద్వేల్ బస్తీలో క్యారెల్స్ నిర్వహించారు. క్రీస్తు పుట్టుక గురించి విశ్వాసులకు, ప్రజలకు సువార్తమానము అందచేశారు. పాటలు పాడి దేవుని మహిమ పరిచారు. చిన్నారులు సంతోషంగా ఆడి పాడారు. క్రైస్తవులు తమ నివాసాలలో అందంగా క్రిస్మస్ ట్రీ లను అలంకరించారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రగతి నివేదిక ను విడుదల చేస్తున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

## వ్యవసాయ కూలీల పిల్లలకు 15శాతం సీట్లు కేటాయించడం సంతోషకరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బుద్వేల్, డిసెంబరు 15 (నమస్తే ఉదయం) వ్యవసాయ డిగ్రీ కోర్సుల్లో వ్యవసాయ కూలీల పిల్లలకు 15శాతం సీట్లను కేటాయించడానికి వర్సిటీ చాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సోమవారం లోక్భవన్ లో గవర్నర్ విష్ణుదేవ్ వర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలలో బాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీ ప్రగతి నివేదికను గవర్నర్ విడుదల చేశారు. వ్యవసాయ వర్శిటీ సాదిస్తున్న ప్రగతి ని గవర్నర్ అభినందించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాం కింగ్ ప్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం 37వ ర్యాంకు నుంచి 24వ స్థానానికి రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులోను మంచి పనితీరు కనబరచాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. పెండింగ్ లో ఉన్న మూడు బ్యాచ్లకు కలిపి ఒకే స్నాతకోత్సవాన్ని 2026 ఫిబ్రవరి లో నిర్వహించడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య విజ్ఞప్తికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అంగీకరించారు. త్వరలోనే స్నాతకోత్సవం తేదీలను ఖరారు చేస్తామని హామీ ఇచ్చారు. 2026 ఫిబ్రవరి లో మూడు బ్యాచ్లకు చెందిన 2800మంది యూజీ, పీజీ, పీహెచ్ఏ విద్యార్థులకు గవర్నర్,చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పట్టాలు అందజేయనున్నట్లు వ్యవసాయ వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. గవర్నర్ ను కలసిని వారిలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం మల్లారెడ్డిలు ఉన్నారు.

## మూడవ విడత పోలింగ్‌కు సిబ్బంది నియామకం పూర్తి..



రంగారెడ్డిజిల్లా, డిసెంబర్ 15(నమస్తే ఉదయం)ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి సమక్షం లో పూర్తి చేశారు.సోమవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణరెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ మూడవ విడతలో మూడవ ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు.జిల్లాలో నిర్వహించే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే4977 ప్రిసైడింగ్,అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలనుర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే మొదటి,రెండవ విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.మూడవ విడత మండలాలలో పోలింగ్ సిబ్బందికి ఈ నెల16న వారికి కేటాయించిన మండల కేంద్రాలలో మూడవ విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని,శిక్షణ అనంతరం వారికి ఎన్నికల సామాగ్రి,పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి వారిని ప్రత్యేక వాహనంలో పోలీస్ రక్షణతో పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు.మొదటి విడత,రెండవ విడతలలో 125 మందికి పైగా పోలింగ్ సిబ్బంది విధులకు గైర్హాజరు అయినారని,ఇంకొంత మంది సిబ్బంది విధులకు హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేసి ఎన్నికల విధులకు హాజరు కాకుండా ఎంపీడీఓలకు సహకరించలేదని,వీరందరిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మూడవ విడతలో కూడా ఎవరైనా గైర్హాజరైనా, హాజరు అయి ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా ఉంటే సస్పెండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్,(లోకల్ బాడీస్)డీపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ బస్సు డిపో నుంచి కొత్తగా రెండు సర్వీసులు




బుద్వేల్, డిసెంబరు 15 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో పరిధిలోని కిస్మత్పూర్ నుంచి సికింద్రాబాద్ కు, నలంద నగర్ నుంచి సికింద్రాబాద్ కు రెండు ఆర్టీసీ సర్వీసులను మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజరు బి క్రిష్ణారెడ్డి తెలిపారు. కాలనీలు, బస్తీల ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యాలను కల్పించడానికి నూతన రూట్లలో బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కిస్మత్పూర్ నుంచి సికింద్రాబాద్ కు 5కె/188కె ను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీసు ఓంనగర్, అభ్యుదయనగర్, కాళీ మ 0దిర్, బండ్లగూడ, లంగర్ హౌస్ , మెహిదీపట్నం, లక్డీకాపూల్, ట్యాంక్ బండ్ నుంచి సికింద్రాబాద్ వరకు నడుస్తుందన్నారు. రోజుకు 24 ట్రిప్పులను నడిపించడం జరుగుతుందన్నారు.

**నలందనగర్ నుంచి సికింద్రాబాద్ వరకు :**

నలందనగర్ నుంచి సికింద్రాబాద్ వరకు 92ఎన్/5కె బస్సును నడుపుతున్నామని డిపో మేనేజరు బి క్రిష్ణారెడ్డి తెలిపారు. ఎర్రబోడ, జనప్రియ, హైదర్‌రీడ, పిల్లర్ నెంబర్ 143, మెహిదీపట్నం, లక్డీకాపూల్, సికింద్రాబాద్ వరకు ఈ బస్సు నడుస్తుందన్నారు. రోజుకు 12 ట్రిప్పులను నడుపనున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ఆర్టీసీ వినయోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం డిపో మేనేజరు బి క్రిష్ణారెడ్డి సెల్ ఫోన్ నెంబరు 9959226135, కంట్రోలర్ 9959225137, ట్రాఫిక్ సూపర్వైజర్ 9398839761 నెంబర్లలో సంప్రదించవచ్చున్నారు.

# కడవెండి గ్రామ సర్పంచ్ (మహారాజ్) ఎవరు?

**బిఆర్ఎస్ మళ్లీ తన ఉద్యమ స్ఫూర్తి తో గెలవనుందా..?**

**గ్రామంలో 1983 తర్వాత ఎన్నడూ గెలవని కాంగ్రెస్ ఈసారన్న గెలుస్తాదా..? లేదా...?**

**కాంగ్రెస్, బిఆర్ఎస్ కొట్లాట్లో సిపిఐకి అవకాశం వచ్చేనా..?**

**కడవెండి ప్రజల మదిలో ఇలాంటి ప్రశ్నలు ఎన్నో**




జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం) : జిల్లాలోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామ సర్పంచ్ (మహారాజ్) ఎవరు కాబోతున్నారనే చర్చ జోరుగా సాగుతుంది. మూడో విడత సర్పంచ్ ఎన్నికలు ఈ నెల 17వ తేదీ బుధవారం కడవెండిలో జరగనున్న నేపథ్యంలో గ్రామస్తులు నమస్తే ఉదయం జనగామ జిల్లా ప్రతినిధి జేరిపోతుల ఉపేందర్ తో కొన్ని విషయాలను పంచుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక పోషించిన గ్రామంలో మొదటి సర్పంచ్ కమ్యూనిస్ట్ పార్టీ నుండి ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి సీతారాంపురం జనార్దన్ రెడ్డి, ఇస్తారి లచ్చయ్య, కమ్యూనిస్ట్ పార్టీ నుండి అస్నాల అంజాజీ, తెలుగు దేశం పార్టీ నుండి అస్నాల శ్రీనివాస్, అస్నాల ఆగమ్మ, తెరాస నుండి పడమటింటి కొమురయ్య, టీడీపీ నుండి జరుపుల బాలు నాయక్, సుడిగెల హన్మంతు, తెరాస నుండి పోతిరెడ్డి బెత్లీనమ్మ లు గ్రామాన్ని పరిపాలించారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ వచ్చింది. గత గ్రామ చరిత్ర మొత్తం చూస్తే ప్రాంతీయ పార్టీలు వచ్చిన తర్వాత 1983 నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ఇప్పటి వరకు గ్రామ సర్పంచ్ గెలువ లేదు అనేది నిజం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రతి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ స్థానం మాత్రమే గెలుస్తూ వస్తుంది. 2001 సంవత్సరంలో అ ఎంపీటీసీ కూడ గెలవలేదు, కాంగ్రెస్ పార్టీకి కలగానే మిగిలి పోయిన సర్పంచ్ పదవి ఈసారి అయినా గెలుస్తుందా..? లేదా..? బిఆర్ఎస్ మళ్ళీ గెలిచి తమ ఉద్యమ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తుందా... సిపిఐ కి ప్రజలు అవకాశం ఇవ్వను న్నారా..? ఇప్పటి వరకు సర్పంచ్లుగా ఎస్సీ సామాజిక వర్గం నుంచి కీర్తి శేషులు కొమ్మగళ్ల ఎల్లయ్య గతంలో ఉప సర్పంచ్, సర్పంచ్ గా విధులు నిర్వహించారు. 2001వ సంవత్సరంలో కెసిఆర్ మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కడవెండి ప్రజలు ఉద్యమం స్ఫూర్తి రగల్చి మొదటి సారిగా బిఆర్ఎస్ జెండాను కడవెండిలో ఎగర వేసి ఎంపీటీసీగా చింత రాంనర్సయ్యను, సర్పంచ్ గా పడమటింటి కొమురయ్యను గెలిపించి కడవెండి పోరాట స్ఫూర్తి ని మలి దశ తెలంగాణ ఉద్యమా నికి అందించిన ఘనత ఈ గ్రామ ప్రజలది. ఇప్పుడు జరుగు తున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి భాషిపాక రాములు, కాంగ్రెస్ పార్టీ నుండి భాషిపాక బిక్షపతి, సిపిఐ మిత్రపక్షాల నుండి జీడీ ఎల్లయ్య, బిఎస్పి నుండి మబ్బు ఉదయ్, బిజెపి నుండి భాషిపాక భాస్కర్, ఎంఆర్పిఎస్ నుండి పడమటింటి అంజయ్య, బిఆర్ఎస్ రెబల్ గా కత్తుల సుధాకర్, కాంగ్రెస్ రెబల్ గా భాషిపాక ఎల్లయ్య అనే అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ఎవరు కడవెండి సర్పంచ్ (మహారాజ్) గా ఎన్నికై సుపరిపాలన అందించ నున్నారనేది రేపు తేలనుంది.


అల్వాల్ సర్కిల్‌లో కొత్తగా భూదేవి నగర్ డివిజన్‌గా ప్రకటించినందుకు సంబరాలు జరుపుకున్న స్థానిక వాసులు

## భూదేవి నగర్‌ను డివిజన్‌గా ప్రకటించడం హర్షం చేసిన కాలనీవాసులు..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ సర్కిల్ ) డిసెంబర్ 15 ( నమస్తే ఉదయం):- డిలిమిటేషన్ లో భాగంగా అల్వాల్ సర్కిల్ లోని భూదేవినగర్ ప్రాంతాన్ని భూదేవి నగర్ 194 డివిజన్ గా ప్రకటించినందుకు స్థానిక కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు. సోమవారం దేవినగర్లో పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. పార్కులోని ఓపెన్ జిమ్ పరికరాలను, పార్క్ అభివృద్ధిని చూసి సంబర పడ్డారు. ఈ సందర్భంగా భూదేవి నగర్ పార్కు అభివృద్ధికి కృషి చేసినందుకు మైనంపల్లి హనుమంతరావు తో పాటు గద్దర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ క్రిస్టఫర్, జనరల్ సెక్రెటరీ లక్ష్మణరావు, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ సింగ్, కిట్టు, సునీల్ కుమార్ ,స్థానిక నాయకులు భాస్కర్, కృష్ణ గౌడ్, రాజేందర్, సత్యం, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## కానాజిగూడను డివిజన్‌గా ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 15 ( నమస్తే ఉదయం ):- డిలీమిటేషన్ లో భాగంగా అల్వాల్ సర్కిల్ లోని కనాజిగూడ ప్రాంతాన్ని గుర్తించి కానాజిగూడ 195 డివిజన్ గా ప్రకటించడంతో కనాజిగూడ వాసులు హర్షం వ్యక్తం చేసారు. కానాజిగూడ కాలనీవాసులు అల్వాల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ను కలిసి కానాజిగూడ డివిజన్ గానే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానాజిగూడ కు 2 వందల సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. డివిజన్ గా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా కానాజీ కూడా డివిజన్లో కలపాలని కోరారు. కానాజిగూడ డివిజన్ ను ప్రకటించడంలో సహకరించిన ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాసులు నిరంజన్, నంద కుమార్, శ్రీధర్ రెడ్డి, సంతోష్ సాగర్, రామకృష్ణ, శ్రీకాంత్, వీరేశ్, సదానంద, రవీందర్, వేణు , కన్న, సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ జిల్లా జడ్జీకి సన్మానం



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్15(నమస్తే ఉదయం)గద్వాల కోర్టు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత మహబూబ్‌నగర్‌కు బదిలీపై వెళ్లుచున్న సందర్భంగా సోమవారం సత్యాస్ లా ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు.తమ పదవీకాలం స్వల్పకాలమే అయినప్పటికీ, కేవలం 8 నెలల వ్యవధిలోనే న్యాయమూర్తి న్యాయవ్యవస్థకు ఒక కొత్త ఆత్మను నింపినట్లుగా వ్యవహరించారు.న్యాయమంటే కేవలం తీర్పు మాత్రమే కాదని, అది న్యాయం కోరేవారి నమ్మకమని చాటిచెప్పే విధంగా, కేసుల వేగవంతమైన పరిష్కారంతో న్యాయపరిపాలనకు సరికొత్త వెలుగులు నింపారు.న్యాయవాదులకు ఇచ్చిన గౌరవం, ప్రతి విచారణలో కనబరిచిన సమతుల్యత, నిష్పక్షపాతతకు నిలువెత్తు నిదర్శనమైన తీర్పులు, ధైర్యసాహసాలతో కూడిన నిర్ణయాలుఇవి అన్నీ గద్వాల జిల్లా న్యాయ చరిత్రలో చెరగని, చిరస్థాయి ముద్రలుగా నిలిచిపోయాయి. న్యాయస్థాన పరిపాలనలో వారు చూపిన క్రమశిక్షణ, న్యాయవాదులతో పాటించిన సౌహార్దపూర్వక వ్యవహారం, న్యాయసూత్రాల పట్ల కలిగిన అపారమైన నిబద్ధతు ఇవి కేవలం ఒక పదవీకాలపు జ్ఞాపకాలు మాత్రమే కాక, రాబోయే తరాల న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మార్గదర్శక దీపాలుగా వెలుగొందుతాయి.ఈ సందర్భంగా పూజారి శ్రీధర్, శ్రీనిత పూజారి, శ్రీలేఖ పూజారి కవిరాజ్, సిరాజ్ అహ్మద్ లు(న్యాయవాదులు) ప్రేమలత ను సన్మానించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిరుధాన్యాలను ప్రపంచవ్యాపంగా ప్రచురం చేయడానికి ఐఐఎంఆర్ కృషి : డాక్టర్ టి తారా సత్యవతి


విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ టి తారా సత్యవతి

బుద్వేల్, డిసెంబరు 15 (నమస్తే ఉదయం): చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, వాణీజ్యకరణ, ఆవిష్కరణ లపై విద్యార్థులకు అవగాహన కల్పించి రాబోయే రోజులలో నైపుణ్యం కలిగిన పౌరులను తయారు చేయడానికి కృషి చేస్తున్నట్లు రాజేంద్రనగర్ లోని జాతీయ చిరు ధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ టి తారా సత్యవతి అన్నారు. ఐఐఎంఆర్ లో సోమవారం రెండు జాతీయ శిక్షణ కార్యక్రమాలను విద్యార్థుల కోసం నిర్వహించారు. చిరుధాన్యాలకు సంబంధించిన అధునాతన ప్రయోగశాలల ఏర్పాటు, వాటి పనితీరు, చిరుధాన్యాల ప్రాసెసింగ్, మార్కెట్, చిరుధాన్యాల వల్ల కలిగే ఉపయోగాలపై ఈ సందర్భంగా ఆయా విభాగాల శాస్త్రవేత్తలు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అం తర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం తర్వాత ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాలకు మంచి గుర్తింపు లభించిందన్నారు. చిరుధాన్యాలను ప్రమోట్ చేయడానికి యువతకు నైపుణ్యం తో కూడి శిక్షణ కార్యక్రమాలను ఐఐఎంఆర్ చేపడుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఐఎంఆర్ కు చెందిన డాక్టర్ టి నెపోలియన్ మాట్లాడుతూ, చిరుధాన్యాల స్టార్టప్ ల ను ప్రతి ఒక్కరిలోకి తీసుకువెళ్లడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఐఐఎంఆర్ ప్రిన్సిపల్ సైం టీస్ట్, కోర్సు డైరెక్టర్ డాక్టర్ ఎ కలైశేఖర్ మాట్లాడుతూ, అడ్వాన్స్ డ్ లాబోరేటరీ టెక్నిక్స్ ఇన్ జెనోమిక్స్, టిష్యూ కల్చర్, మైక్రోస్కోపి, గ్రెయిన్ సైన్స్ లో భాగంగా కణజాలం, ఆహార ఉత్పత్తుల పోషక విషేషణ పద్ధతులు, క్లోమాటోగ్రఫీ, స్పెక్ట్రోపోటో మెట్రీ, కిణ్వ ప్రక్రియ, కీటకాల ఫెరమోన్లు, వ్యాధి టీకాలు వేసే పద్ధతులు, మొక్కల కణజాల సంస్కృతి, సూక్ష్మజీవుల ఐసోలేషన్, మాలిక్యూలర్ బయాలజీ తదితర అంశాలను శిక్షణలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ విద్యార్థులకు చిరుధాన్యాల ఉత్పత్తులపై ఉచితంగా అవగాహన కల్పిం చడం జరుగుందన్నారు. అందుకోసం ఐఐఎంఆర్ వెబ్ సైట్ లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

## పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(నమస్తే ఉదయం): జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధనధాన్య యోజన పథకం ద్వారా వ్యవసాయ పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ, ఉద్యాన, మత్స్య శాఖ ఇతర వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాల ద్వారా లభించే రాయితీలను పొందడానికి ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరని... జిల్లాలోని అందరూ రైతులు తప్పనిసరిగా వారి పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కాని దగ్గర్లోని మీసేవ కేంద్రాలలో కానీ సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. అగ్రి స్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర%-%రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చని, పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరన్నారు.రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుతుందని,బీమా, సబ్సిడీలు, రుణాలు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయన్నారు.ఒకే ఐడీతో లబ్ది నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుందని భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభమన్నారు.స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయన్నారు.ఆధార్ కార్డు నంబర్,భూమి పాస్ బుక్ వివరాలుఆధార్ కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్ తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) కు అవసరమైన పత్రాలు అవసరమన్నారు.ఇప్పుడు మీదగ్గర లోని మీ-సేవ కేంద్రాల్లో కేవలం రూ. 15/- మాత్రమే (అన్ని పన్నులు కలుపుకుని) చెల్లించి నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు.. అలాగే రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణాధికారి ద్వారా ఉచితంగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) నమోదు చేసుకోవచ్చన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన ఆదనపు కలెక్టర్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, సోమవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ జారీ స్వీకరణ ప్రక్రియ, ధృవీకరణ విధానం, బ్యాలెట్ బాక్సుల భద్రత, రికార్డు నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, సిబ్బంది సమన్వయం వంటి కీలక అంశాలను అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా ఎన్నికల నియమావళి ప్రకారం, పారదర్శకంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఎన్నికలలో అత్యంత కీలకమైన భాగమని..ప్రతి దశలో నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలోఎంఎస్ఓ,ఎంపీడీఓ,దేవరుప్పుల తహసీల్దార్, ఎంపీవో, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## గద్వాల ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్‌లు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్15(నమస్తే ఉదయం) గద్వాల నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు, మల్దకల్ మండలాలోని వివిధ గ్రామాల నూతన సర్పంచ్ లు, వార్డు సభ్యులు సోమవారం గద్వాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త సర్పంచ్ లు, వార్డు సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులే విజయం సాధించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల ప్రజా పాలన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని అన్నారు. నూ తనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామస్తులకు నిజాయితీగా సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ మూడోదశ ఎన్నికలకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేయండి: కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(నమస్తే ఉదయం) గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి మూడవ విడత పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ ర్యాండమైజేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశామని, ఈనెల 17న ఎన్నికలు జరిగే జిల్లాలోని ఆలంపూర్, ఇటిక్యాల, మానవపాడు, ఉండవెల్లి, ఎర్రవల్లి మండలాల్లో మొత్తం 700 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఏకగ్రీవాల అనంతరం మిగిలిన 638 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 1,00,372 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణ విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్, ఈడియం శివ, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లాలో సరిత వర్గానికి స్థానిక సంస్థల్లో హవా!



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో సరిత వర్గాన్ని కె స్థానిక సంస్థల ఎన్నికల్లో హవా కొనసాగింది. జిల్లాలో 131 గ్రామపంచాయతీలు ...అత్యధికం గా తన మద్దతు దారులను ఏకంగా 52..ప్రతి మండలంలో మేజర్ గ్రామ పంచాయతీలను బారి మెజారిటీ తో కైవసం చేసుకున్నారని జెడ్పి మాజీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితమ్మ..... సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వర్గం రెండో స్థానం లో నిలిచి 42 గ్రామపంచాయతీ స్థానాలను కైవసం చేసుకున్నారు. బిజెపి 10 స్థానాలు, బి ఆర్ ఎస్ 13 స్థానాలు, ఇతరులు 14 స్థానాలలో విజయం సాధించారు.సరిత వర్గంతో పోటీపడలేక ఇతర నాయకులు కేవలం మండలాలలోని చిన్న గ్రామపంచాయతీ లతో సరిపెట్టుకున్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో డివిజన్ల విభజన పై అభ్యంతరాల వెల్లువ


డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డికి వినతి పత్రం అందచేస్తున్న అప్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు



డివిజన్ ల విభజన పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు



అధికారులకు వినతి పత్రం అందచేస్తున్న సందీప్ ముదిరాజ్

బుద్వేల్, డిసెంబరు 15 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో డివిజన్ల విభజన లోపభూయిష్టంగా ఉందని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి సోమవారం వరకు 7 రోజులలో 211 అభ్యంతరాలను వ్యక్తం చేశారు. సోమవారం ఒక్క రోజే 87 అభ్యంతరాలు వినతి పత్రం రూపంలో అధికారులకు అందజేశారు. అధికారులు ఇప్పటికైనా అఖిల పక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి డివిజన్ల విభజన పై ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నారు.

**ప్రజలకు చెప్పి డివిజన్ల విభజన చేసి ఉంటే బాగుండేది : హేమ సుదర్శన్ జిల్లోజు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు**

డివిజన్ల విభజన లోపభూయిష్టంగా జరిగింది. ఏ డివిజన్లో ఏఏ బస్తీలు వస్తున్నాయి. డివిజన్ మ్యాప్ ఎలా ఉంది. డివిజన్లో ఎన్ని ఓట్లు ఉన్నాయి. అని ప్రజలకు, వివిధ పార్టీల నాయకులకు అవగాహన కల్పించి డివిజన్ల విభజన చేసి ఉండాల్సింది. అందుకోసం గ్రేటర్ కార్యాలయంతో పాటు జోనల్, సర్కిల్ కార్యాలయాలలో అఖిల పక్ష పార్టీల సమావేశాలు నిర్వహించి డివిజన్ల విభజన చేసి ఉండాల్సింది. దీనిపై అధికారులు పునరాలోచించి అభ్యంతరాలు స్వీకరించడానికి తేదీలను పొడిగించి అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి డివిజన్ల ఏర్పాటు ప్రక్రియను ఫైనల్ చేస్తే బాగుంటుంది.

**శివరాంపల్లి ని రాజేంద్రనగర్ డివిజన్ లోనే ఉంచాలి : బీజేపీ**

శివరాంపల్లి బస్తీని గతంలో ఉన్న మాదిరిగా రాజేంద్రనగర్ డివిజన్ లోనే ఉంచాలని ఆ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ కోరారు. అదే సమయంలో ఉప్పర్ పల్లి బస్తీ లోని కొంత బాగాన్ని హైదర్ గూడ డివిజన్లో, మరి కొంత బాగాన్ని రాజేం ద్రనగర్ డివిజన్ లో కలిపారని, అలా కాకుండ హైదర్ గూడ డివిజన్లోనైనా, రాజేంద్రనగర్ డివిజన్ లోనైనా ఉప్పర్ పల్లి ప్రాంతాన్ని కలుపాలన్నారు. గగన్ పహాడ్ బస్తీలోని కొంతభాగాన్ని మైలార్దేవుపల్లి డివిజన్లో మరి కొంత బాగాన్ని రాజేంద్రనగర్ డివిజన్లో కలిపారని, అలా కాకు ండ మైలార్దేవుపల్లి డివిజన్లోనే గగన్ పహడ్ బస్తీని కలిపితే బాగుంటుందని మైలార్దేవుపల్లి డివిజన్ - 2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి కోరారు. కాటేదాన్, మైలార్దేవుపల్లి డివిజన్లలో మైనారిటీ బస్తీలను కలుపకుండ గతంలో ఉన్న మాదిరిగా శాస్త్రీపురం డివిజన్లోనే ఆ బస్తీలను కలుపాలన్నారు. బీజేపీ పార్టీ తరపున అధికారులను కలసి వినతి పత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ నాయకులు వై.శ్రీధర్, ఎన్ మల్లారెడ్డి, కాడెం సుధాకర్, కోరని సదానంద్, పి.మల్లేశ్ యాదవ్, హరికిషన్, షాబాద విజయ్ కుమార్, రాచూరి రాజశేఖర్. యు పవన్, గుంటి రాజ్ కుమార్ మల్లేష్ చారి, సురేందర్, సరితరెడ్డి , అంబిక, పద్మావతి , రజని గుప్తా, తిరుమలేశ్, విజయ్ యాదవ్, శివకుమార్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ జగన్నాథ ఆలయంలో నృత్య, భక్తి, సాంస్కృతిక కళా ప్రదర్శన







పటాన్ చెరు, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం): శ్రీ జగన్నాథ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక, నృత్య, భక్తి ప్రదర్శన అద్భుతం వైభవంగా జరిగింది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంస్థ చైర్మన్ రవీంద్ర రెడ్డి, అధ్యక్షుడు డా. భరత్ వి. పురోహిత్, ప్రధాన కార్యదర్శి రబీంద్ర నాథ్ గిరి, అపాక్ డైరెక్టర్ శ్రీలత కొలచనా, ఇస్కాన్ నిర్వాహకులు అభిషేక్ శుక్ల ప్రభుజీ మరియు మేఘా శుక్ల మాతాజీలు కార్యక్రమాన్ని ఆద్యంతం ఆసక్తిగా వీక్షించి, కళాకారుల ప్రతిభను హృదయపూర్వకంగా ప్రశంసించారు. వారి ప్రోత్సాహకమైన మాటలు కళా ప్రదర్శన బృందానికి మరింత ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమానికి శ్రీ జగన్నాథ ఆలయ కమిటీ అందించిన సహకారం, ఏర్పాట్ల నిర్వహణ వరకు ప్రతి విషయంలో అందిన నిలవడం పట్ల సంస్థ నిర్వాహకులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఆలయ కమిటీ సభ్యులుఎప్పుడైనా ఇక్కడికి వచ్చి ప్రదర్శన ఇవ్వాలనుకుంటే అవకాశం కల్పిస్తామని చెప్పడం సంస్థకు గర్వకారణం అని చెప్పారు.కార్యక్రమంలోని ప్రతి ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా అలరించింది. చివరిగా ఇచ్చిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింద నేందుకు ఆ ప్రదర్శనకు వచ్చిన ప్రశంసలు చప్పట్లే నిదర్శనం అని సంస్థ నిర్వాహకులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ అద్భుతమైన కార్యక్రమానికి ప్రాణంగా నిలిచిన మా గురువులు డా. అనుషా రాఘవం గారు మరియు గురు లక్ష్మీ లీలా శంకర్ గారు అందించిన శిక్షణ, అంకితభావం ప్రశంసనీయం. వారి మార్గదర్శకత్వం వల్లే ఈ స్థాయి నాణ్యమైన ప్రదర్శనలు సాధ్యమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్ శ్రీ రఘురామ్ గారు వారి సమన్వయం, నిర్వహణ ప్రతిభతో ప్రశంసనీయంగా నిలిచింది. ఈ నృత్య కార్యక్రమం రాఘవేంద్ర డాన్స్, మ్యూజిక్ %ర% ఫిట్నెస్ స్టూడియో, అమీన్‌పూర్ %-% చందానగర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. 2010 నుండి గత 15 సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతూ, అనేక మంది విద్యార్థులను కళారంగంలో తీర్చిదిద్దుతున్న మా స్టూడియోకి ఇది మరో మైలురాయిగా నిలిచింది. అలాగే భగవద్గీత స్పాన్సర్ చేసిన అనురాధ గారికి, స్నాక్స్ స్పాన్సర్ చేసిన ఆలయ కమిటీ మరియు కిరణ్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. మొత్తంగా, ఈ కార్యక్రమం మా బృందానికి, మా శిష్యులకు మరియు ప్రేక్షకులకు ఒక మరచిపోలేని అనుభవంగా నిలిచింది.

# ఇంటింటా ఇంకుడు గుంతలు ఏర్పాటైతే కృష్ణా పేజ్-4 అవసరం ఉండదు

**భూగర్భ జలాల పెంపునకు జలమండలి యాక్షన్ ప్లాన్.**

**వచ్చే వారం నుంచి 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం..**

**అధికారులతో కలిసి మాధాపూర్‌లో ఎండీ అవగాహనా కార్యక్రమం**




హైదరాబాద్, డిసెంబర్ 15(నమస్తే ఉదయం) జలమండలి పరిధిలో 200 గజాల ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు అవసరం.. 300 గజాల పైన ఉన్న ప్రతి ప్రాంగణంలో ఇంకుడు గుంత తప్పనిసరి నిర్మాణం చేసుకోవాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా జలమండలి ఇంకుడు గుంతల ప్రాధాన్యం, వాటి నిర్మాణ ఆవశ్యకత ప్రజలకు తెలపడానికి.. జలమండలి 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించిందని చెప్పారు. జిహెచ్ఎంసీ నుండి ఓఆర్ ఆర్ వరకు భూగర్భ జలాలను పెంచే లక్ష్యంగా.. ఇంటికో ఇంకుడు గుంత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం ఈ రోజు అధికారులతో కలిసి మాధాపూర్‌లో పర్యటించారు. కాకతీయ హిల్స్ ప్రాంతంలో ఉన్న 15 ఫ్లాట్ల ఓ అపార్ట్‌మెంట్ వాసులు ఇంజక్షన్ బోర్ వెల్ తో నీటి సమస్య లేకుండా చేసిన తీరు ప్రశంసనీయమని ఎండీ అన్నారు. ఈ చర్య జలమండలి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమయ్యే ఉత్తమ నీటి సంరక్షణకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ఓఆర్ ఆర్ పరిధిలో భూగర్భ జలాలను పెంచే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో జలమండలి 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించిందని చెప్పారు. జలమండలి భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతల కార్యక్రమంలో ప్రతి నివాస సముదాయలు తమ కర్తవ్యంగా భావించి భాగస్వామ్యం అవసరమని అశోక్ రెడ్డి అన్నారు.

నగరంలో నేలను కాంక్రీట్ కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలో ఇంకే పరిస్థితి కనిపించడం లేదని.. భూగర్భజలాలు దిగవకు పడిపోయి పైకి చుక్క నీరు రావడం లేదని చెప్పారు. వర్షపు నీటి సంరక్షణతోనే భూగర్భజలాలు పెంచవచ్చని, వృధాగా పోతున్న వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చెయ్యాలని వివరించారు. ప్రతి ఇంటింటా ఇంకుడు గుంతలు తప్పని సరి అని, దీంతో భూగర్భజలాలు పెరిగి నిత్యావసర నీటి ఎద్దడి సమస్య తగ్గుతుందని ఈ సందర్భంగా ఎండీ చెప్పారు.

**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత:**

నగరంలో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవుతున్నా... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న నివాస, వాణిజ్య సముదాయలతోపాటు ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాలన్నింటిని కాంక్రీట్‌తో కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేక భూగర్భజలాలు అడిగంటిపోతున్నాయి. ఫలితంగా తాగు నీటి కంటే నిత్యావసరాల నీటికోసం ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోంది. హైదరాబాద్‌లో ప్రతి ఏటా సగటున 85 నుంచి 89 సెంటీ మీటర్లకుపైగా వర్షపాతం నమోదవుతున్నా.. అందులో కేవలం 0. 75 నుంచి 0.95 శాతం మాత్రమే నేలలోకి ఇంకడం మిగితాది వరద రూపంలో మురుగు కాల్వలో కలిసి వృధాగా పోవడం సర్వసాధారణమైంది.

గత ఏడాది జలమండలి ఎండీ క్షేత్ర స్థాయిలో పర్యటించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా డిమాండ్‌కు గల వాస్తవ పరిస్థితిపై ఆరా తీశారు. గృహా సముదాయాల్లో ఎండిపోతున్న బోర్లుగా ప్రధాన సమస్యగా గుర్తించారు. పాతాళంలోకి పడిపోతున్న భూగర్భజలాల పెంపుపై కోసం ప్రత్యేక కార్యాచరణకు దిగారు. తాగు నీటి సరఫరాతో పాటు .. నిత్యావసరాల వినియోగించే నీరు అందుబాటులో ఉండే విధంగా వర్షపునీటి సంరక్షణకు నడుం భిగించారు. అందులో భాగంగా నల్లా కనెక్షన్ క్యాన్ నెంబర్ ఆధారంగా సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా 20 కంటే ఎక్కువ ట్యాంకర్లను బుక్ చేసుకునే ప్రాంగణాలను గుర్తించింది. ఇప్పటికే సుమారు 40 వేల పైగా క్యాన్ నెంబర్లను గుర్తించి 40,209 నివాససముదాయలపై సర్వే నిర్వహించగా, కేవలం 22,825 నివాసాల్లో నే ఇంకుడు గంతలు ఉన్నట్లు,17,384 నివాసాల్లో ఇంకుడు గుంతలు లేనట్లు బహిర్గతమైంది. దీంతో ఇప్పటివరకు16 వేల గృహాలకు నోటీసులు చేసి ఇంకుండు గుంత నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టింది. మరో 25 వేల గృహాలకు వచ్చే మార్చి నాటికీ ఇంకుగుంతలు చేపట్టేలా కార్యాచరణ రూపకల్పన చేసింది.

నగర తాగు నీటి అవసరాల కోసం జలాలను సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి తరలించి శుద్ధి చేసి సరఫరా చేస్తుందుకు కోట్లాది రూపాయలు ఖర్చు అవుతుండగా... నగరంలో కురుస్తున్న వర్షపు మిలియన్ కొద్ది చుక్కలు వరద ప్రవాహంగా మారి మురుగు నాలల్లో వృధాగ కలిసి పోతుండడాన్ని జలమండలి త్రీవంగా పరిగణించింది. భూగర్భజలాలను పెంచితే సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యావసరాల కోసం సరఫరా చేసే ట్యాంకర్ తాకిడి తగ్గుతుందని జలమండలి భావిస్తోంది. నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసేందుకు భూగర్భజలాల పెంపు లక్ష్యంగా వచ్చే వారం నుంచి నాలుగు రకాల గ్రౌండ్‌వాటర్ రిచార్జీ ప్రణాళిక అమలుకు సిద్ధమైంది.

వర్షపు నీటి సంరక్షణలో భాగంగా 300 చదరపు మీటర్ల గల ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ప్రాంగణంలో ఇంకుడుగుంత తప్పని సరి చేస్తూ జలమండలి చర్యలు చేపట్టింది. పాత, కొత్త నివాస, వాణిజ్య సముదాయాలపై దృష్టి సారించింది. భూగర్భజలాల పెంపు కోసం ప్రజా స్థలాలో ఇంకుడు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రజా స్థలాలు,కాలనీలు,ప్రభుత్వ సముదాయాలు, విద్యా సంస్థలు,రోడ్డు పక్కన గల నివాస, వాణిజ్యసముదాయల రూఫ్ టాప్ నుండి కిందికి పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సంరక్షణ కోసం ప్రజా ఇంకుడు గుంతల ఏర్పాటుకు సిద్ధమైంది. అలాగే నిరుపయోగంలో ఉన్న బోరు బావులను హార్వెస్టింగ్ పిట్‌లతో ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చాలని నిర్ణయించింది. వీటితోపాటు ఓఆర్ ఆర్ పరిధిలోని గెటెడ్ కమ్యూనిటీలు, బహు అంతస్తుల భవన సముదాయాల్లో కమ్యూనిటీ ఇంకుడు గంత ఏర్పాటు చేసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేయనుంది. ఓఆర్‌ఆర్ లోపల, అవతల గెటెడ్ కమ్యూనిటీలు, బహుళ అపార్ట్ మెంట్లను గుర్తించారు. అయా నివాస సముదాయలకు ఇంకుడు గుంతల ప్రాధాన్యం, వాటి నిర్మాణ ఆవశ్యకతలపై అవగాహన కల్పిస్తారు.

**ఇప్పటికే జల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వ అవార్డు**

నగరవాసులకు ఇబ్బందులు కలగకుండా విశేష కృషిచేస్తున్న జలమండలికి మరో అవార్డు లభించింది. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి గాను ప్రకటించిన అవార్డును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి న్యూఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టాప్ మునిసిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు ఈఅవార్డ్ లభించింది.కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టాప్ మునిసిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు 'జల్ సంచయ్ జన భాగిదారి (%జీూజీదీ%) 1.0 అవార్డ్ లభించింది. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని అందిస్తారు.

**టార్గెట్ ఇంటింటా ఇంకుడుగుంత-కృష్ణా నాలుగవ దశ లైన్ తో సమానం: అశోక్ రెడ్డి, ఎండీ, జలమండలి.**

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటా ఇంకుడు గుంత ఏర్పాటు ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రతి నివాస సముదాయంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకుని 5 నుంచి 10 టీఎంసీల నీటిని భూగర్భంలోకి చేరేలా చేస్తే భవిష్యత్తులో కృష్ణ తాగునీటి సరఫరా పథకం%-%4, కొత్తగా ఇతర నీటి సరఫరా పథకాల నిర్మాణాలు అవసరం ఉండదు అని అన్నారు.

ప్రస్తుతం సరఫరా చేస్తున్న జలాలు తాగు నీటి అవసరాలక కోసం సమృద్ధిగా సరిపోతాయి. ప్రతియేట వర్షపు నీరు వరదగా మారి మూసీ ద్వారా కృష్ణా నదిలో వృధాగా కలుస్తున్నాయి. వాటినే తిరిగి నగరానికి తరలించేందుకు రూ. కోట్లు వెచ్చిస్తున్నాం. ప్రతి ఇంటా వర్షపు నీటి ఒడిసి పట్టి నేలలోకి ఇంకిస్తే బోరు బావుల్లో భూగర్భజలాల పెరుగుతాయి. ఇది జలశాయల నుంచి నీటి తరలింపునకు ఖర్చు చేసే కోట్లాది రూపాయలు ఆదా అవుతాయి. ప్రతి గృహాసముదాయంలో నిత్యావసర నీరు అందుబాటులో ఉంటుంది. ఇక నుంచి వృదాగా పోతున్న వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోఇంకేలా చేద్దాం. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి ఇంకుడు గుంతల మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావల్సిన అవసరం ఏంతైనా ఉంది.

# సోషల్ మీడియా విపరీత పోకడతో ఆరోగ్యంపై అనుమానాలు

**ప్రజల అనుమానాలను నివృతికి "చాయ్ పే చర్చ " స్టార్ట్ హాస్పటల్ వైద్యులు**



చాయ్ పే చర్చా కార్యక్రమంలో
అనుమానాలను నివృత్తి చేస్తున్న స్టార్ హాస్పిటల్ వైద్య బృందం



సమావేశానికి హాజరైన ప్రెస్టేజ్ కమ్యూనిటీ వాసులు

శేరిలింగంపల్లి : డిశంబర్ 15, (నమస్తే ఉదయం) ఆరోగ్యం విషయం సోషల్ మీడియాలో వచ్చె సమాచారం ప్రజలను అయోమయానికి గురిచేస్తుంది. దీంతో ఏది నిజం ఏది అసత్యం తెలుసుకోలేక ప్రజలు అయోమయం గురవుతున్నారు. విశ్వసనీయమైన వైద్య సమాచారాన్ని గుర్తించడం కష్టంగా మారిన ఈ పరిస్థితిలో స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నానక్‌రామ్‌గూడలో స్టార్ "చాయ్ పే చర్చా" అనే వినూత్న కమ్యూనిటీ హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిజిటల్ స్క్రీన్లకు విరామం ఇచ్చి వైద్య నిపుణులతో నేరుగా ముఖాముఖి సంభాషణ జరిపేలా రూపొందించిన ఈ కార్యక్రమం ఆరోగ్యంపై విలువైన నమ్మకమైన చర్చలకు వేదికగా మారనుంది. సీనియర్ డాక్టర్లతో చర్చిస్తూ ఆరోగ్య అంశాలపై అవగాహన పొందే అవకాశాన్ని రూపొందించారు. ప్రజల అనుమానాలను పరిగణనలోకి తీసుకొని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వైద్యులు వెల్లడించింది. ఆన్‌లైన్‌లో లభించే విభిన్నమైన అసంపూర్ణ సమాచారం కంటే నేరుగా వైద్యులతో మాట్లాడాలనే ఆకాంక్ష ప్రజల్లో పెరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం రూపుదించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ నారా మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్య అవగాహన ఇప్పుడు ఐచ్చికం కాదని అత్యవసరం అన్నారు. సోషల్ మీడియా అధిక సమాచారం వల్ల ప్రజలు గందరగోళానికి గురవుతున్నారన్నారు. చాయ్ పే చర్చా కార్యక్రమం వలన ప్రజలను సోషల్ మీడియా నుండి దూరం చేసి నిజమైన సమాచారాన్ని ఆరోగ్య నిర్ణయాలు తీసుకునేలా చేస్తాయన్నారు. ఎంపిక చేసిన రెసిడెన్షియల్ సొసైటీ ప్రతినిధులు ఒక ప్యానెల్‌గా ఏర్పడి స్టార్ హాస్పిటల్స్ నానక్‌రామ్‌గూడ వైద్య నిపుణులతో చర్చింవచ్చని తెలిపారు. సంబంధిత వైద్యులు ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చి రోజువారీ జీవనశైలికి అనుకూలమైన ఆరోగ్య సూచనలు అందిస్తామని చెప్పారు. ప్రారంభ సమావేశంలోకి నానాక్ రామ్ గూడలోని ప్రెస్టీజ్ ట్రాంక్విల్ కమ్యూనిటీ వాసులు పాల్గొని ఆరోగ్య సమస్యలపై అనుమానాలు నివృతి చేసుకున్నారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి సీనియర్ కన్సల్టెంట్ భరత్ కుమార్ నారా తోపాట వివిధ విభాగాలకు చెందిన వైద్యులు అభిరామ్ కొగంటి, శరత్ చంద్ర గొరంట్ల తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 15(నమస్తే ఉదయం) అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కాటేదాన్ లోని శ్రీవాసవి భవన్ లో ఆయన విగ్రహానికి కాటేదాన్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కమిటీ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త, శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘము ప్రసిడెంట్ ఓరుగంటి భద్రయ్య గుప్త, యువజన సంఘము ప్రెసిడెంట్ గుడిపల్లి శేఖర్ గుప్త రాజేంద్రనగర్ మండల్ సంఘము ప్రెసిడెంట్ వనమాల సురేష్ గుప్త, చిగుళ్ళపల్లి సతీష్ గుప్త, చెవ్వా వెంకటేష్ గుప్త, గోవింద్ జగదీష్ గుప్త, పాండు గుప్త లు పాల్గొన్నారు.




# ఓటర్ల సంఖ్యానుసారం పటాన్ చెరులో జోనల్ కార్యాలయం ఏర్పాటుకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతి

**డివిజన్ల సంఖ్య పెంచాలని జోరందుకున్న డిమాండ్**

పటాన్ చెరు, డిసెంబర్ 15(నమస్తే ఉదయం): పటాన్ చెరు లో జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ పరిధిలో డివిజన్ల సంఖ్య పెంచాలని కోరుతూ ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్ కు వినతి పత్రం అందజేశారు. ప్రత్యేకంగా బొల్లారం మున్సిపాలిటీని జీహెచ్ఎంసీ డివిజన్‌గా ఏర్పాటు చేసి, కూకట్‌పల్లి జోన్‌లో కలపడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మరియు బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి లు జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్ కు సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. బొల్లారం డివిజన్‌ను శేరిలింగంపల్లి జోన్‌లో కలపాలని వారు ఈ సందర్భంగా కోరారు. పరిపాలనా సౌలభ్యం కోసం,రవాణా సౌకర్యాలు లేకపోవడంతో పాటు, ప్రయాణ దూరాన్ని పరిగణనలోకి తీసుకుని కూకట్ పల్లి జోన్ లో కాకుండా శేరిలింగంపల్లి జోన్ లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల సంఖ్యా పరమైన ఆధారంగా అమీన్ పూర్, పటాన్ చెరు లో డివిజన్ల సంఖ్య పెంచాలని కోరారు. ఓటర్ల జాబితా అనుసరించి, భౌగోళిక స్వరూపం ఆధారంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో 13 డివిజన్లు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని ఆ విజ్ఞాపన పత్రం లో పేర్కొన్నారు. పటాన్ చెరు లో 13 డివిజన్లు ఏర్పాటు చేసి, పటాన్ చెరు లో జోనల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ ఆయన చేశారు.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి



పటాన్ చెరు, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం): ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆర్థిక సహాయంఅందించారు. ఖాజీపల్లి గ్రామం లో నివాసం ఉంటున్న సంగు దణమయ్య ముదిరాజ్ అనే వ్యక్తి కి కొన్ని రోజుల క్రితం ప్రమాదం జరిగి చికిత్స అనంతరం ఇంటికి తిరిగి వచ్చారన్న విషయం తెలుకున్న జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయనను పరామర్శించి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం.అందించారు.ఆయనతో పాటు తాజా మాజీ సర్పంచులు సత్తయ్య,ఆకుల నవీన్,గద్దె నర్సింహా,మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, గణేష్, సమీర్,సురేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొంతపల్లి అయ్యప్ప స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పటాన్ చెరు, డిసెంబర్ 15 (నమస్తే ఉదయం) : అయ్యప్ప కృపతో అందరికీ మేలు జరుగుతుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 35వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం ఆలయంలో ఏర్పాటు చేసిన దివ్య మహా పడిపూజ కార్యక్రమానికి పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతల్మెట్ లో ఓ రియల్టర్ అనుమానస్పద స్థితిలో మృతి

బుద్వేల్, డిసెంబరు 15 (నమస్తే ఉదయం) : చింతల్మెట్ లో నివాసం ఉండే ఓ రియల్టర్ ఆదివారం తాను ఉంటున్న ఇంట్లో మరణించాడు. వివరాలు ఈ విదంగా ఉన్నారు ....మద్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ గఫార్ ఖాన్ రియల్ ఎస్టేట్ వ్యా పారం చేస్తుంటాడు. అతను చింతల్ మెట్ ప్రాంతంలోని హైటెక్ సూట్స్ లో నివాసం ఉంటాడు. కుటుంబ సభ్యులు స్వగ్రామంలో నివాసం ఉంటారు. మూడు రోజులుగా అబ్దుల్ గఫార్ ఖాన్ తన గదిలో తలుపులు పెట్టుకుని ఉన్నాడు. అతను మూడు రోజులుగా బయటకు రాకపోవడంతో ఆదివారం పక్క గదిలో ఉండేవారికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చూడగా అబ్దుల్ గఫార్ ఖాన్ మరణించి ఉన్నాడు. సమాచారం అందుకున్న ఆయన కుటుంబ సభ్యులు సోమవారం చింతల్మెట్ కు చేరుకున్నారు. అబ్దుల్ గఫార్ ఖాన్ మరణంపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం నివేధిక వచ్చాక పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733